శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబరు 28,ప్రభాతవార్త:**సోమశిల జలాశ యానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళ వారం సాయంత్రానికి 40990క్యూసెక్కుల వంతునవరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తి సా మర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 69.679టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 200, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టాకు 32650, కండలేరు వరద కాలువకు 0 క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం99.111మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు

## తుఫాను పునరావాస కేంద్రాల్లోని వసతుల ఏర్పాట్లు

### - జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐ ఎఎస్ అధికారి ఎన్. యువరాజ్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త** తుఫాన్ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న విషయంలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి, సీనియర్ ఐఎఎస్ అధికారి ఎన్. యువరాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లతో కలసి సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, మండల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుఫాను పునరావాస కేంద్రాల్లోని వసతుల గురించి అధికారుల ద్వారానే కాకుండా, అందులో ఆశ్రయం పొందుతున్న వారితో నేరుగా మాట్లాడారు. మంచినీటి సౌకర్యం, అల్పాహారం, భోజన వసతి, పాలు తదితర వసతులు అందుతున్న వైనం గురించి స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. ఎవరూ అధైర్య పడవద్దని, ప్రభుత్వం మీకు అ న్ని విధాల అండగా ఉంటుందని ప్రత్యేకాధికారి యువరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆశ్రయం పొందుతున్న వారు సౌకర్యాల కల్పన పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ తమకు అన్ని సౌకర్యాలు కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

**జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల మాట్లాడుతూ..** భారీ వర్షాలు నమోదవుతున్న పరిస్థితుల్లో జిల్లాలో ఎటువంటి నష్టం లేకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులకు గండ్లు పడే అవకాశం ఉంటే పంచాయతీ రాజ్, ఇంజనీరింగ్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షానికి పూర్తిగా నిండిన చెరువుల వద్ద పోలీసు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు గస్తీ ఉంటూ సమీప గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. చెరువులకు గండ్లుపడే అవకాశం ఉండే లోతట్టు ప్రాంతాల ప్రజలను సమీపంలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. పంచాయతీ సిబ్బంది పునరావాస కేంద్రాలవద్ద శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పునరావాస కేంద్రాలను అత్యంత పరిశుభ్ర వాతావం˘ణంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమీప జిల్లాలలోని ప్రాజెక్టుల నుంచి మన ప్రాజెక్టులకు వస్తున్న వరద నీటిని అంచనా వేసి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వర్షం ఆగిన వెంటనే గ్రామాల్లోని రోడ్లపై నీరు, బురద లేకుండా పంచాయతీ, అగ్నిమాపక శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## మొంథా తుఫాన్ సందర్భంగా జిల్లా పర్యటనలో ఎస్పీడీసీఎల్ చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త** మొంథా తుఫాన్ సందర్భంగా క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాను పరిశీలించుటలో భాగంగా తిరుపతి పర్యటన అనంతరం మంగళవారం నెల్లూరులో ఏపీ ఎస్పీడీసీఎల్, చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్ లోతేటి శివశంకర్ నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ఎస్పీడీసీఎల్ పరిధిలో మొత్తం తొమ్మిది జిల్లాలు ఉన్నాయని తీర ప్రాంతా జిల్లాలైన తిరుపతి, నెల్లూరు జిల్లాలో నేడు పర్యటించడం జరిగిందన్నారు. నెల్లూరులో నేటి ఉదయం నుంచి ఇప్పటివరకు నాలుగు సెంటీమీటర్లు వర్షపాతం నమోదయింది అని తెలిపారు. తుఫాన్ వల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం జరగకుండా ప్రతి జిల్లాలలో చీఫ్ ఇంజనీర్లు క్యాడర్లో ఉన్న వ్యక్తులను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించడం జరిగింది అన్నారు. అన్ని సబ్ స్టేషన్లలో ఆసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు నమోదు కాలేదని, ఈరోజు మధ్యాహ్నం నుంచి రేపటి వరకు చాలా క్రూషియల్ పీరియడ్ అయినందున విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎక్కడైనను విద్యుత్ అంతరాయం జరిగినట్లయితే వెంటనే పునరుద్ధరించే విధంగా విధంగా అవసరమైన సిబ్బందిని. పరికరాలను అందుబాటులో ఉంచామన్నారు. విద్యుత్ శాఖ జిల్లా పరిపాలన అధికారులతో సమన్వయ పరచుకొని ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ విషయమై నెల్లూరు జిల్లా ప్రత్యేక అధికారి యువరాజ్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో ప్రత్యేకంగా చర్చించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం కమాండ్ కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న సిబ్బందితో మాట్లాడి తగు సూచనలు సలహాలు అందజేశారు.

## నవంబర్ మెదటి వారంలో దగదర్తి కి రానున్న నారా లోకేష్



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** నవంబర్ మెదటి వారంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మంత్రి నారా లోకేష్ బాబు దగదర్తికి రానున్నట్లు తెలుగుదేశం పార్టీ వర్గాల ద్వారా మంగళవారం సమాచారం అందడం జరిగింది. ఇటివల అకాల మరణం చెందిన టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు, యువ నాయ కులు మాలేపాటి భానుచందర్ కుటుంబ సభ్యులను పరామ ర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపేందుకు వస్తున్నారని అమరావతి వర్గాలు ద్వారా సమాచారం అందడం జరిగింది.






## ప్రజాజీవనానికి అడ్డంకి కలుగకుండా కమిషనర్ నిరంతరం పర్యటన

**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 27,ప్రభాతవార్త:** మొంథా తుఫాను నేపథ్యంలో నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజా జీవనానికి ఎలాంటి అడ్డంకులు కలగకుండా నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ మంగళవారం నగరంలోని అన్ని ప్రాంతాలు నిరంతరం పర్యటిస్తూ వరద ముంపు ప్రజలకు అసౌకర్యం కలగకుండా వరదనీటి ప్రవాహాన్ని పర్యవేక్షిస్తున్నారు.వరద ముంపు ప్రాంతాల నుంచి బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడం, నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 14 ప్రాంతాలలో ఏర్పాటుచేసిన తుఫాను పునరావాస కేంద్రాలలో ప్రజలకు అందుతున్న సౌకర్యాలను పర్యవేక్షించి అధికారులకు ఎప్పటికప్పుడు వివిధ సూచనలు జారీ చేస్తున్నారు. అన్ని ప్రధాన డ్రైను కాలువలలో పూడికతీత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షిస్తూ వరద నీరు రోడ్లపై నిలిచిపోకుండా సిబ్బందికి వివిధ సూచనలను జారీ చేస్తున్నారు. నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో తుఫా ను సహాయక హెల్ప్ లైన్ కేంద్రాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ సహాయకకార్యక్రమాలను వేగవంతంగా జరిగేలా చర్యలు తీసు కుంటున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్నిపట్టణ ఆరోగ్య కేంద్రాలు ద్వారా అవ సరమైన వారికి ఉచిత వైద్య సేవలు మం దులు అందజేసేందుకు అప్రమత్తంగా ఉండేలా కమిషనర్ ఆధ్వర్యంలో అన్ని విభాగాల అధికారులు, ప్రత్యేక బృందాలు పర్య వేక్షిస్తున్నారు. డివిజన్ల వారీగా సచివాలయాల అడ్మిన్ కార్యదర్శుల నేతృత్వంలో స్థానికంగా భారీ వర్షాలకు కూలిపోయిన చెట్లను రోడ్లపై నుంచితొలగించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా నిరంతరం కమిషనర్ పర్యవేక్షిస్తున్నారు.



## ఇనమడుగు పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు, నాయకులకు దిశా నిర్దేశం కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వరద బాధిత పునరాస కేంద్రాన్ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపరిశీలించారు. బాధితుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న 42 కుటుంబాలకు చెందిన 91మందికి ఆమెభోజనం, పండ్లు,టూత్ పేస్టు, సబ్బులతో కూడిన కిట్లు,దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో మొంథా తుఫాను విపత్తును ఎదుర్కొనేందుకు అధికారులు,నాయకులు సమిష్టిగా కృషి చేస్తున్నారని చెప్పారు. అధికారులకు తోడుగా ఉంటూ ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో అండగా నిలుస్తున్ననాయకులకు ఎమ్మెల్యేప్ర శాం తిరెడ్డి అభినందించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెన్నా పరివాహక ప్రాంత గ్రామాల లోని కరకట్టలకు నిధులు మంజూరు చేశారన్నారు. ఇప్పటికే చాలాచోట్ల మొదలయ్యాయన్నారు.ప్రజలు ఎటు వంటి భయాందోళనకు గురి కావద్దని, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. తాసిల్దార్ సిహెచ్ సుబ్బయ్య ఎంపీడీవో శ్రీహరి రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు వైద్యులు డాక్టర్ నిరంజన్ డాక్టర్ సుష్మ పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జిట్టి రాజగోపాల్ రెడ్డి ఇరిగేషన్ ఏ ఈ శ్రీనివాసులు మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డి సు ధాకర్ రెడ్డి ఎంపీటీసీ సభ్యులు సునీల్ రెడ్డి పార్టీ సీనియర్ నాయకులు ఇంతమల్లారెడ్డిగుత్తికొండవెంకయ్య చింతలపూ డిపెంచలయ్య పురుషోత్తం శ్రీనివాసులువేణు పంచాయతీ కార్యదర్శి నాగరాజువీఆర్వో హరికృష్ణ గ్రా మ సచివాలయ ఉద్యోగులు ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ఉన్నారు



## పునరావాస కేంద్రంలోని వారికి బోజనాలు నిత్యావసర సరుకులు మెడికల్ క్యాంపు ఏర్పాటు



**మనుబోలు అక్టోబర్ 29 ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పునరావాస కేంద్రాల్లో ఉంటున్న తుపాన్ బాధితులకు మంగళవారం మండల అధికారులు దుప్పట్లు చాపలు బోజనాలు ,మంచినీళ్ళు,మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. అదే విధంగా లోతట్టు ప్రాంతంలో నివసించే వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. ఇప్పటికే మనుబోలు మండలంలోని మనుబోలు, బద్దవోలు, వెంకన్నపాళెం, కట్టువపల్లి,కొలనుకుదురు,గ్రామాలలో వందలాది మంది గిరిజనులు పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటున్నారు. తుపాన్ ప్రభావం తగ్గే వరకు తుఫాన్ బాధితులకు అన్ని మౌలిక సదుపాయాలు అందజేయాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశించడమే కాకుండా వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. దీంతో అధికారులు నాయకులు ఆయా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా అధికారులకు తెలియజేయాలన్నారు. అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సాయం



**వింజమూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని జీబీకేఆర్ఎస్‌టీ కాలనీకి చెందిన అల్లూరు వాసు(23) గత రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న సర్పంచ్‌నల్లగొండ సృజన భర్త రాయుడు మృతుని మట్టి ఖర్చులు నిమిత్తం కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. మృతునికి మూడు నెలల క్రితమే వివాహం కావడంతో కాలనీలో విషాధ ఛాయలు నెలకొన్నాయి. ఈ విషయంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి మరింత ఆర్థిక సాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అధైర్య పడకండి అండగా మేమున్నాం; యంఎల్‌ఏ కాకర్ల బరోసా



**కలిగిరి, అక్టోబర్28, ప్రభాతవార్త;** మోంధా తుఫాన్‌వల్ల ప్రజలు భయపడాల్సిన పనేమీ లేదని మీవెంట మేమున్నామంటూ ప్రజలకు ఉదయ గిరిశాసన సభ్యులు కాకర్ల సురేష్ ప్రజలకు ధైర్యం చెప్పారు. మోందా తుఫాన్ తాకిడిలోనూ యంఎల్‌ఏ కాకర్ల నియోజ కవర్గంలో మంగళవారం సుడిగాలి పర్యటనచేశారు. తుఫానులోసైతం కలిగిరికి వచ్చిన కాకర్ల కలిగిరి మండలంలోని పునరావాసకేంద్రాల్లో తలదాసుకుంటున్న ప్రజలను కలుసుకొని మాట్లాడారు.అనంతరం పునరావాసకేంద్రాలలో ఉన్నవారికి వారికి బోజనాలు, వసతు ల కల్పిస్తున్నారా అంటూ అధికారులను అక్కడ ఉన్నవారినీ అడిగి తెలుసుకున్నారు.అనంతరం యం ఎల్‌ఏ మాట్లాడుతూ ప్రజలకు ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు అన్ని చర్యలూ తీసుకో వాలన్నారు. పార్టీనాయకులుకానీ, కార్యకర్తలు అధికారులకు సహాయ సహకారాలు అందిం చాలని పిలుపు న్నారు. ఈ సందర్భంగా కాకర్ల మాట్లాడుతూ తుఫాన్ వల్ల ఎంతటి ఉపద్రవంవచ్చినా ఎదుర్కొ నేందుకు అధికారులు, నాయకులు మేమూ ముందుంటామని ప్రజలు ఎలాంటి భయాందోలనలు చెందాల్సిన పనిలేదన్నారు.వర్షాల సమయంలో ఎవరూ బయట తిరగవద్దని అవసరమైతేతప్ప బయటకు రావద్దన్నారు. ఈ కార్యక్రమంలో అదికారులు తదితరులు ఉన్నారు.

## ప్రియాంక చిత్రపటానికి నివాళులర్పించిన దామిశెట్టి



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**ప్రముఖ కాపు ఉద్యమ నాయకుడు దాసరి రాము కుమార్తె శేషసాయి ప్రియాంక ఇటీవల అకాల మరణం చెందిన సందర్భంగా మంగళవారం గుంటూరు లోని వారి నివాసానికి వైఎస్సార్సీపీ స్టేట్ ఇంటలెక్టివల్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి దామిశెట్టి సుధీర్ నాయుడు, కదిరి వందిత్ లు వెళ్ళి ప్రియా ంక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ప్రియాంక మృతికి గల కారణాలను తెలుసుకొని దాసరి రాముకు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. అనంతరం వివిధ రాజకీయ అంశాల మీద చర్చించటం జరిగింది.

## మోంథా తుఫాన్ ప్రభావంఅప్రమత్తంగా అధికారులు



**తోటపల్లి గూడూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మోంథా తుఫాన్ ప్రభావంతో తీరప్రాంత మండ లాల్లో కుంభవృష్టి కురుస్తోంది. సర్వేపల్లి నియోజ కవర్గంలో వేకువజాము నుంచే ఎడతెరి పిలేకుండా వర్షం కురుస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే 48.4 మి.మీ. వర్షపాతం నమోద వగా, సాయం త్రానికి మరో 100 మి.మీ. వరకు నమోదయ్యే అవకాశం ఉందని అధికా రులు తెలిపారు.

**– శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పునరావాస కేంద్రాలు**

చెన్నపల్లిపాళెం హైస్కూల్, చింతోపు, నరుకూరు పాఠశాలల్లో ఏర్పాటైన కేంద్రాలను పరిశీలించారు. డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావు, టీడీపీ నేతలతో కలిసి గిరిజనులకు బిస్కట్లు, దుప్పట్లు పంపిణీ చేశారు.తుఫాన్ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల అధికారులు అలెర్ట్‌గా ఉండాలని సోమిరెడ్డి ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కొనసాగుతున్నాయి.

## వరద ప్రభావిత ప్రాంతాలలో కాకాణి పర్యటన

**-ప్రజలు అవసరాల కోసం ప్రత్యేక సెల్ ఎర్పాటు**



**వెంకటాచలం, అక్టోబరు 28, ప్రభాతవార్త:**భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో మాజీ మంత్రి ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి మంగళవారం పర్యటించారు వెంకటాచలంలోనే కనుపూరు చెరువును కాకాణి పరిశీలించారు.ప్రజలకు అనంతరం ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల కారుణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అండగా నిలుస్తారని ప్రజల కోసం ప్రత్యేక సెల్ను ఏర్పాటు చేయడం జరిగిందని +91 8712603258 నెంబర్ కి కాల్ చేస్తే సమస్యను పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళనకు గురి కాకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు.వరద ప్రభావిత ప్రాంతాల పరిస్థితిని పార్టీ శ్రేణులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు.తుఫాన్ తీరం దాటే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.తమ హయాంలో నాడు-నేడు కింద పాఠశాలలు,మోలిక వసుతులతో ఏర్పాటు చేయడంతో ఈ రోజు ముంపు ప్రాంతాల్లో గురైయ్యే ప్రజలకు ఎంతో ఆదరంగా నిలిచాయన్నారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను స్కూళ్లకు తరలించి,చేతులు దులుపుకోకుండా అధికారులు అవసరమైన భోజన వసతి సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.ఉద్యోగులందరూ పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందించి ప్రజలకు అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ అధ్యక్షులు వెంకటశేషయ్య,కనుపూరు సర్పంచ్ నాటకం శ్రీనివాసులు మండలంలోని వైపీసీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంపీ,ఎమ్మెల్యే ఆదేశాలతో బియ్యం పంపిణీ



**విడవలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మండలంలోని రామచంద్రపురం పంచాయతీ పరిధిలో ఉన్న గిరిజనులకు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో టిడిపి నాయకులు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంతా తుఫాన్ దూసుకు రావడంతో తుఫాన్ బాధితులను అన్ని విధాలుగా అందుబాటులో ఉండి ప్రజలను అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గిరిజన కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం గిరిజనులకు బియ్యం పంపిణీ చేశారు. దీంతో గిరిజనులు ఎంపీ, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరిణి నీటిసంఘ అధ్యక్షులు ఆవుల రవిచంద్ర,టిడిపి మండల ఉపాధ్యక్షులు ఆవుల రవీంద్ర, ఐ టి డి పి మండల ఉపాధ్యక్షులు కడియాల రాము, బీసీ సెల్ మండల అధ్యక్షులు వావిలా వెంకటరత్నం, కుమారి ప్రభాకర్, ఆముదాల వెంకటేశ్వర్లు, కోడి వెంకటేశ్వర్లు, కృష్ణపట్నం పెంచలయ్య, శ్రీహరికోట తిరుపతి, కోడూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డి ఆదేశాల మేరకు 5 వందల మంది పేదలకు గిరిజనులకు దుప్పట్లు గొడుగులు పంపీణి



**మనుబోలు అక్టోబర్ 28 ప్రభాతవార్త :** సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు స్దానిక టిడిపి నాయకుడు చేరెడ్డి పద్మనా భరెడ్డి సహకారంతో మండలకేంద్రమైన మనుబో లు సిఆర్ఆర్ కళ్యాణ మండపంలో పేద గిరిజన మహిళలకు వృద్దులు దుప్పట్లు గొడుగులు పంపీణి కార్యక్రమాన్ని పొదలకూరు సిఐ శివ రామకృ ష్ణారెడ్డి చేతుల మీదుగా మంగళవారం ప్రారంభిం చారు. తుపాన్ ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి తన వంతు సాయంగా పేద మహిళ పురుషులకు గొడుగులు దుప్పట్లు పంపీణి కార్యక్రమంతోపాటు భజన వసతి ఏర్పాటు చేశామ న్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్దానిక సిఐ మాట్లాడుతు కార్యక్రమ దాతలను అభినం దించారు. తుపాన్ తీవ్రత తగ్గే వరకు ఎవరు కూడా బయటకు రావద్దని కరెంటు స్తంబాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఎక్కడైనా సమస్య ఏర్పడితే వెంటనే పోన్ చేస్తే వెంటనే స్పందిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో ఆయనతోపాటు స్దానిక ఎస్ఐ రాకేష్,టిడిపి నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, దండు చంద్రశేఖర్‌రెడ్డి, సాని వెంకటరమణయ్య, శివుడు రాజా మోపూరు ధనుంజయరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని గిరిజనులకు భోజన పొట్లాలు పంపిణీ

**– టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ**



**ముత్తుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కృష్ణాపట్నం మండలంలోని తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలోని గిరిజనులకు సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అధానీ పౌండేషన్ సంయుక్తంగా టిడిపి సీనియర్ నాయకులు రాగాల శివకృష్ణ భోజన పొట్లాలను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముంథా తుఫాన్ ప్రభావం ఉండడంతో ప్రజలు బయట రాకూడదని, అత్యవసరమైతేనే రావాలని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగులు, వంకలు దాటేటప్పుడు జాగ్రత్త వహించాలని అన్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన తహశీల్దార్ స్వప్న



**ముత్తుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ ప్రభావంతో మండలంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మండల పరిధిలోని తుఫాన్ చర్యల్లో భాగంగా పునరా వాస కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ పునరావాస కేంద్రాన్ని తహశీల్దార్ స్వప్న పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలోని లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించడం జరిగిందన్నారు. ఉచిత వసతి, బోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందివ్వాలని సిబ్బందికి సూచించారు. ప్రజలు అవసరం ఉంటే తప్ప బయటకు రాకూడదని ఆమె సూచించారు. తుపాన్ కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. స్థానిక అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సహాయ చర్యలు అందించాలని సూచించారు.

## తుఫాన్ తీవ్రత సురక్షిత రక్షణ కల్పన తహశీల్దార్



**కొడవలూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ప్రభావంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వర్షాల వలన మండల ప్రజలు ఇబ్బందులు పడకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేసి బాధితులకు కావలసిన సదుపాయాలు కల్పించడం జరుగుతుంది. కొడవలూరు, నార్త్ రాజుపాలెం, సౌత్ గండవరం పంచాయతీల గిరిజన వినాయక కాలనీ,మూలకట్ట సంఘం, తాటేకులదిన్నే గిరిజనులను స్థానిక హై స్కూల్, నార్త్ రాజుపాలెం హై స్కూల్ లకు తరలించడం వారికి భోజన సదుపాయం కల్పించామన్నారు.అదేవిధంగా లోతట్టు ప్రాంత ప్రజలకు తుఫాన్ తీరం దాటి వరకు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అలాగే 24 పంచాయతీల్లో గ్రామ అధికారులు వర్షపాతం నమోదు, ప్రజలు ఇబ్బందులపై దిష్టి సారించి కంట్రోల్ రూమ్ కు తెలియపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కావలిలో భారీ వర్షం లోతట్టు ప్రాంతాలు జలమయం




**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మొంధా తుఫాన్ ప్రభావంతో కావలి పట్టణంలో తెల్లవారుజామున నుంచే ఈదురు గాలులతో కూడిన ఎడతెరిపి లేని భారీ వర్షం కురిపిస్తుంది .దీంతో ప్రధాన రోడ్లు అన్ని జలమయమయి డ్రైనేజీలు అన్ని పొంగి పొర్లుతున్నాయి.లోతట్టు ప్రాంతాలు అన్ని జలమయమైనాయి. తాసిల్దార్ కార్యాలయం వద్ద భారీ వృక్షాలు నేలకొరగడంతో ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది.ఎమ్మెల్యే దగుమటి వెంకట కృష్ణారెడ్డి దగ్గరుండి వృక్షాన్ని తొలగింపజేశారు.అలానే పట్టణంలోని వైకుంఠపురం లో వరద నీరు ఇళ్లను చుట్టుముట్టాయి. వర్షపునీరు ఇళ్లలోకి చేరటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఎమ్మెల్యే దగుమాటి అధికారులను ఆదేశించడం జరిగింది. మెత్తం మీద మొంధా తుఫాన్ ప్రభావంతో కావలి పట్టణం మాత్రం నీటి మునిగే పరిస్థితి కనపడుతుంది. ప్రజలు కూడా ఇబ్బందులు పడడం జరిగింది.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన మున్సిపల్ కమీషనర్



**ఆత్మకూరు,అక్టోబరు28,ప్రభాతవార్త:** తుఫాన్ నేపథ్యంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని రెండవవార్డు వెంకట్రావుపల్లి ప్రజలకు తమకు సమీపంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేశామని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్ తెలిపారు. ఇక్కడ గిరిజనులను ఈకేంద్రానికి తరలించారు. జిల్లాకలెక్టర్ , ఆర్‌డిఒ ఆదేశాల మేరకు ఆత్మకూరు పట్టణంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్, పేరారెడ్డిపల్లి హైస్కూల్‌ను తుఫాన్ పునరావాస కేంద్రాలుగా ఏర్పాటు చేసి ఇక్కడ నిరంతర ం విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా జనరేటర్‌ఏర్పాటు చేశామని, భోజనం, పాలు తదితర ఆహార పదార్థాలను నఅందిస్తున్నామన్నారు. మున్సిపల్ సిబ్బందిని నిరంతర పర్యవేక్షణకు ఈకేంద్రం వద్ద ఉంచామని కమీషనర్ తెలిపారు. ప్రస్తుతానికి ఈ రెండు కేంద్రాల వద్ద 100మంది ఉన్నారని మరికొన్ని కేంద్రాలను ఏరఅ్పటు చేస్తామని కమీషనర్ గంగాప్రసాద్ తెలిపారు.

## తుమ్మల పెంట సముద్రతీరంలో సముద్రం అల్లకల్లోలం



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**మొంధా తుఫాన్ ప్రభావంతో కావలి మండలం, తుమ్మలపెంట సముద్ర తీరంలో అలల ఉవ్వెత్తున పడుతున్నాయి సముద్రం 100 మీటర్ల పైన చొచ్చుకొన్ని రావడం జరిగింది. రాకాసి అలలు కూడా 10 మీటర్ల పైన ఎగిసిపడు తుండటంతో సముద్రం ప్రాంతం అంతా అల్లకల్లో లంగా ఉంది. దీంతో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకుడదని అధికారులు ఆదేశాలు జారీ చేయటంతో పడవలు, బోట్లు,వలలను మత్స్యకారులు ఒడ్డుకు చేర్చుకున్నారు. దీంతో సముద్ర ప్రాంతం అంతా నిర్మానుష్యంగా మారింది.తెల్లవారుజామున నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కావలి డివిజన్ లోని పంటపొలాలు అన్నీ నీట మునిగాయి.చెరువులు వద్ద కలుజులు పొంగి పొర్లుతున్నాయి.సముద్ర ప్రాంతాన్ని కావలి ఆర్డీవో వంశీకృష్ణ, తాహసీల్ధార్ శ్రావణ్ కుమార్ తమ సిబ్బందితో పరిశీలించి ప్రజలు అవసరమైతేనే బయటకు రావాలని లేని ఎడల ఎవరూ బయటకు రావద్దని కోరారు. అలానే ఏదైనా అత్యవసరమైన ఎడల కావలి ఆర్డీవో కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ కు పోన్ చేయవల్సింది కోరారు.

## తీరంలో విద్యుత్ శాఖ అధికారులు పరిశీలన

**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం తీర ప్రాంతంలో ని పలు విద్యుత్ సబ్ స్టేషన్లను విద్యుత్ శాఖ సీజీఎం రమాదేవి, జిఎం విజయన్ లు మంగళవారం పరిశీలించడం జరిగింది. మొందా తుఫాను ప్రభావంతో తలెత్తే విద్యుత్ సమస్యలను అధిగమించేలా సిద్ధంగా ఉండాలని విద్యుత్ సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేయడం జరిగింది. ముందుగా కావలి పట్టణంలోని కావలి విద్యుత్ కార్యాలయంలో తుఫాన్ ప్రభావం పై ఈఈ బెనర్జీ, ఏడిఈ రవికుమార్, ఏఏ ఈ శ్రీనివాసులు రెడ్డి మరియు ఏఈలతొ సమీక్ష నిర్వహించడం జరిగింది.

## అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి



**సైదాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త** మొంథా తుఫాన్ నేపథ్యంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మండల స్థాయి అధికారులు వారికి అందుబాటులో ఉండాలని నెల్లూరు డీఈ ఆర్‌డబ్ల్యూఎస్, తుఫాన్‌కు సంబంధించి మండల ప్రత్యేక అధికారి ఐ.వెంకటేశ్వర్లు, తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎం.సుభద్ర, ఎంపీడీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో తుఫాన్‌పై మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేకాధికారి ఐ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు పడుతున్న నేపథ్య ంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. గ్రామంలోని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన సూచించారు.ముఖ్యంగా నిత్యవసరాలు పంపిణీ, పునరావాస కేంద్రాలు,విద్యుత్ సరఫరాపై అధికారులతో చర్చించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండా లని నీటి ప్రవాహం ఉండే ప్రదేశంకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహసీల్దార్ ఎం. సుభద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మనోజ్,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉధృతంగా పిన్నేరువాగు.. రాకపోకలు నిలిపివేత



**సైదాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని తురిమెర్ల గ్రామంలో ఉన్న పిన్నేరువాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అధికారులు సైదాపురం, పొదలకూరుకు చెందిన రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఈ సందర్భంగా మంగళవారం పిన్నేరు వాగును తుఫాన్‌కు సంబంధించిన ఏర్పాటు చేసిన మండల ప్రత్యేక అధికారి ఐ.వెంకటేశ్వర్లు, ఎమ్మార్వో ఎం.సుభద్ర, ఎస్సై కాంతికుమార్ పరిశీలించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు రెవెన్యూ, పోలీసు శాఖ అధికారులు ముళ్లకంచె వేసి హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేసి రాకపోకలు లేకుండా చర్యలు తీసుకున్నారు.

## మొంథా తుఫాన్‌పై ప్రజలు జాగ్రత్తలు పాటించాలి



**సైదాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ నేపథ్యంలో సైదాపురం మండలంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తమై జాగ్రత్తలు పాటించాలని సైదాపురం ఎస్సై కాంతికుమార్ తెలిపారు. కురిసిన వర్షాలకు పొంగిపొర్లుతున్న చెరువులు, కాలువలు, లోతట్టు ప్రాంతాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కాలువలు, నీటి ప్రవాహాల దగ్గరకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు.

## ధైర్యంగా ఉండండి అండగా నేనున్నా ఎమ్మెల్యే



**కావలి,అక్టోబర్28,ప్రభాతవార్త:** మొంథా తుఫాన్ ఎదుర్కొనేందుకు అన్నివిధాలా సిద్ధంగా ఉన్నామని కావలి ప్రజలు ధైర్యంగా ఉండాలని మీకు అండగా నేనున్నానని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియజేశారు.మొంథా తుఫాన్ నేపథ్యంలో కావలి పట్టణంలో సోమవారం రాత్రి నుంచి జోరు వర్షాలు కురుస్తున్నందున మంగళవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అధికారులతో కలిసి కావలి పెద్ద చెరువును పరిశీలించారు.కురుస్తున్న వర్షాలకు చెరువు నిండుగా నీరు చేరడంతో ఇరిగేషన్ అధికారులు చెరువు పై నిఘా ఉంచి అప్రమత్తంగా ఉండాలన్నారు. చెరువు దిగువ బాగానే ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి సురక్ష ప్రదేశాలకు తరలించాలని అధికారులను ఆదేశించడం జరిగింది.అనంతరం వైకుంటపురంలోని అనపగుంటను పరిశీలించారు అనుపగుంట పక్కన ఉన్న ఇళ్లల్లోకి నీరు చేరుతుందని తెలుసుకున్న ఎమ్మెల్యే అనుపగుంట నీరు ఎప్పటికప్పుడు బయటకు పంపేలా చర్యలు తీసుకోవాలన్నారు.36వ వార్డు పెంకులు ఫ్యాక్టరీ మున్సిపల్ ప్రైమరీ స్కూల్లో ఉన్న పునరావస కేంద్రాన్ని పరిశీలించి అక్కడ ఉంటున్న 70 మంది ప్రజలకు అన్ని వసతులు సమకూర్చాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ తో కలిసి భోజనాలను అందజేశారు.తుఫాన్ ప్రభావం ఉండడం వల్ల అందరూ తుఫాను వెళ్లే వరకు పునరావస కేంద్రాలలోనే ఉండాలని, మీకు ఏ అవసరం వచ్చినా అధికారులు దగ్గర ఉండి అన్ని వసతులు కల్పిస్తారని అక్కడ ఉంటున్న ప్రజలకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు.తుమ్మలపెంట రోడ్డు లో ఉన్న డ్రైనేజ్ కాలువలు,పంట పొలాలను పరిశీలించారు.కావలి నియోజకవర్గం ప్రజలు ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని తుఫాను ఎదుర్కొనేందుకు అధికారులతో సహా తాను కూడా సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్యే తెలియజేశారు. విద్యుత్తు శాఖ, రెవిన్యూ శాఖ, పోలీస్ శాఖ, పారిశుద్ధ్య శాఖ అధికారులు, సిబ్బంది అలర్ట్ గా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా ముందస్తుగానే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవ తో స్పందించిన అధికారులు




**బిట్రగుంట అక్టోబర్ 28 ప్రభాతవార్త:**బేతనియపేటలో భారీ వర్షాలకు సీతమ్మ చెరువు కట్ట రెండు దగ్గర తెగి పోవడంతో వర్షపు నీరు బేతనియపేటలోకి రావడంతో బోగోలు యూనిట్ ఇంచార్జ్ గోచిపాతల సంజయ్ మన కావలి ఎమ్మెల్యే దగ్గుమాటి కావ్య కృష్ణా రెడ్డి తెలుపడంతో వెంటనే స్పందించి సంబంధిత అధికారులను పంపించి జెసిబి సహాయంతో తెగిన రెండు కట్టలను మూసి వేయడం జరిగినది. అదేవిదంగా నీరు పోయేందుకు రైల్వే కాలువను జెసిబి సహాయంతో క్లీన్ చెయ్యడం జరిగినది. మరియు రోడ్డు పైన గాలికి పడినటువంటి ముళ్ల చెట్లను తొలగించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ప్రెసిడెంట్ చిలకపాటి వెంకటేశ్వర్లు గోచిపాతల సంజయ్, పులివెందల వినోద్, ఎండ్లూరు నాగేంద్రబాబు, ఎండ్లూరి అనిల్, గోసాల విజయ్, అమర్, దీపక్, మరియు బోగోలు పంచాయతీ కార్యదర్శి రంగనాయకులు , గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## తుఫాన్ కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

**– చేనేత కార్మికులకు తక్షణ సాయం 15వేలు రూపాయలను అందించండి**

**– ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అముల చేయాలి**



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా గత 15 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు తుఫాన్‌ల నేపథ్యంలో చేనేత కుటుంబాలు చితికిపోయాయి. మొంథా తుఫాన్ కారణంగా అనేక చోట్ల మగ్గం గుంటల్లోకి నీరు చేరడంతో వీరంతా జీవనోపాధిని కోల్పోయారు. మగ్గంలోకి దిగేందుకు వీలు లేని పరిస్థితులు నెలకొన్నాయి. మగ్గం లోకి దిగేందుకు వీలు లేని పరిస్థితులు నెలకొన్నాయి. మగ్గం మీద ఉన్న పడుగు, వర్షాల కారణంగా మెత్తగా అయిపోయి చీరలు నేసేందుకు వీలుగాని పరిస్థితులు తలెతాయి. ఉపాధి లేక దిక్కుతోచని స్థితిలో ఉన్న నేత కార్మికుల యొక్క మగ్గం గుంతల్లోకి నీరు చేరిన ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పముజుల వారి, సర్వేపల్లి నియోజకవర్గ చేనేత విభాగం అధ్యక్షుడు శంకరయ్యతో కలిసి పరిశీలించారు. నెల్లూరు జిల్లాలోని సౌత్ మోపూరు, ములుమూడి, కురిచెర్లపాడు గ్రామాల్లో మగ్గం గుంతలను పరిశీలించారు. చేనేత కార్మికుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పముజుల వారి మాట్లాడుతూ చేనేత వస్త్రాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన జీఎస్టీని వెంటనే రద్దు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటించి ఒకటిన్నర సంవత్సరం కావస్తున్నా ఇంత వరకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌ను అందిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఆ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవల చేనేత దినోత్సవం సందర్భంగా ప్రతి చేనేత కార్మికుడికి ఉచితంగా 25 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని చేనేత కార్మికులంతా కోరుతున్నారని తెలిపారు. తుఫాన్ కారణంగా నష్టపోయిన చేనేత కార్మికులకు తక్షణ సాయంగా 15 వేల రూపాయలను అందజేయాలని విజ్ఞప్తి చేశారు.

## అప్రమత్తంగా ఉన్న సంగం విద్యుత్ శాఖ అధికారులు



**సంగం అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మొంథా తుపాన్ కారణంగా ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉన్నట్లు మండల విద్యుత్శాఖ ఏఇ మన్మదరావు తెలి పారు. మండలంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎస్పిడిసిఎల్ సిబ్బంది అప్రమ త్తంగా ఉందని తెలిపారు. ప్రజలు విద్యుత్స్తంబాలు తాకవద్దని హెచ్చరించారు. ఏదైనా ఇబ్బ ంది అయితే సంగం ఎస్పిడిసిఎల్కి ఫోన్ చేయాలని, అలాగే లైన్ మెన్కి ఫోన్ చేయాలని అన్నారు. మంగ ళవారం రాత్రి ఎర్రచెరువు సమీపంలో గురుకుల పాఠశాల వద్ద విద్యుత్కి అంతరాయం కలిగిన వెంటనే పరిష్కరించామని ఆయన తెలిపారు. మొంథాతుపాన్ ప్రబావం వల్ల ఎక్కడైని విద్యుత్ లైన్లు తెగిపోతే వెంటనే సమాచారం ఇవ్వాలని ఏఇ సూచించారు. తమ సిబ్బందిని పూర్తి స్దాయిలో అప్రమత్తంగా ఉంచామని తెలిపారు.

## 5వవార్డులో గుడిపల్లి కాలువ పూడికతీత



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని 5 వ వార్డు పరిధిలోని గుడిపల్లి కాలువలో మెంథా తుపాన్ కారణంగా బుచ్చిరెడ్డిపాళెం టౌన్లో గత రాత్రి 55.6 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదు కావడంతో గుడిపల్లి కాలువలో నీరు నిలిచిపోయింది. ఈ నేపద్యంలో స్దానిక కౌన్సిలర్, వైసిపి పట్టణాద్యక్షులు షేక్.షాహుల్ జెసిబి సహాయంతో నీరు నిలువ ఉన్న చోట పనులు చేయించారు. తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉన్నందున వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో, కోవూర మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి సూచనలతో 5 వవార్డులో పరిస్దితులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డుపై కూలిన భారీ వృక్షం

**పొదలకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** పొదలకూరు మెయిన్ రోడ్లో రైస్ మిల్ సెంటర్లో ఓ భారీ వృక్షం రోడ్డుపై అడ్డంగా కూలింది. దీంతో రోడ్డుకు ఇరు వైపులా ట్రాఫిక్కు అంతరాయం కలిగింది. అయితే చెట్టు నెలకొరిగిన సమయంలో వాహన చోదకులెవరూ అక్కడ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. పొదలకూరులో వారం రోజులుగా ఎడతెరిపిలేని వర్షం కురుస్తోంది. వర్షానికి చెట్టు బాగా నాని బరువుకి నేలకొరిగినట్లు తెలుస్తోంది. అప్రమత్తంగా ఉన్న అధికార యంత్రాంగం వెంటనే స్పందించి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించి ట్రాఫిక్ ను యధాతథంగా క్రమబద్ధీకరించారు. కాగా వెంటనే స్పందించి చెట్టును తొలగించి ట్రాఫిక్ను క్రమబద్ధీకరింప చేసిన తాసిల్దార్ శివ కృష్ణయ్య, సీఐ శివరామ కృష్ణారెడ్డి, ఎస్సై మహమ్మద్ హనీఫ్, టిడిపి మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబుకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో ముంపు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలింపు



**ఇందుకూరుపేట, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు కోవూరు నియోజకవర్గంలోని పలు లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యాయి. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి టెలికాన్ఫరెన్స్ ద్వారా క్షేత్ర స్థాయిలో పరిస్థితులు తెలుసుకుంటూ సహాయక చర్యలపై అధికారులు, నాయకులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశాలతో ఇందుకూరుపేట మండలంలోని ముదివర్తిపాలెం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్రెడ్డి ఆధ్వర్యంలో ముంపుకు గురైన ప్రాంతాల ప్రజలను స్థానిక హైస్కూల్కు తరలించి భోజన వసతులు కల్పించారు. టీడీపీ అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్రెడ్డి, దాసరి విజయ్ కుమార్ స్థానిక అధికారులతో కలిసి భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా ఇందుకూరపేట మండలం గుమ్మలంపాలెం, ఇందుకూరుపేట గ్రామ హరిజనవాడ, అరుంధతి వాడలోని వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక చర్యలు చేపట్టారు. కోవూరు మండలం వేగూరు సర్పంచ్ అమరావతి ఆధ్వర్యంలో వేగూరులోని ముంపు ప్రాంత వాసులకు సమీపంలోని పాఠశాలలో పునరావాసం కల్పించారు. ఇనమడుగు, పాటూరు, నార్త్ రాజుపాలెం వినాయక కాలనీ తదితర ప్రాంతాలలో స్థానిక టీడీపీ నాయకులు, అధికారులతో కలిసి సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండి అవసరమైతే స్థానిక నాయకుల సహకారంతో తీసుకుని ప్రజలకు ఏ ఇబ్బందులు లేకుండా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిఎడ్డి అధికారులకు సూచించారు.


## పీఎంపీలు తుఫాన్ బాధితులకు ప్రాథమిక వైద్య సహాయం అందించాలి

– జిల్లా పీఎంపీ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్



**నెల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ బాధితులకు అవసరమైన ప్రాథమిక వైద్య సాయం అందించాలని పీఎంపీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్ అన్నారు. మంగళవారం కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కుర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో పొదలకూరు రోడ్డు, సంజయ్ గాంధీ నగర్లోని శ్రీ లక్ష్మీ సాయి ప్రథమ చికిత్సాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ తీర ప్రాంతాల్లోని పీఎంపీ సభ్యులు ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి కావాల్సిన వైద్య సాయం అందిస్తున్నారని, అదే విధంగా ఇప్పుడు వచ్చినటువంటి తుఫాన్లో కూడా బాధితులకు కావాల్సిన ప్రాథమిక వైద్య సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనారోగ్యంతో బాధపడే వారికి ప్రాథమిక వైద్య సహాయం అందించి అత్యవసరమైన వారిని సమీపంలోని ప్రభుత్వ వైద్యశాలకు పంపించాలని ఆయన కోరారు. ప్రభుత్వంతో పాటు ప్రతి ఒక్కరూ కూడా తుఫాన్ బాధితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య మాట్లాడుతూ లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని, ఎక్కువ రోజులు వర్షం పడుతున్న కారణంగా నీరు కలుషితమవుతున్నాయని, కావున నీటిని కాచి వడకట్టి తాగాలని,, వర్షాకాలంలో ప్రధానంగా వాంతి, విరోచనాలు, మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ తదితర వ్యాధుల భారిన పడకుండా ప్రజలను చైతన్య పరచాలని తెలిపారు. రూడ్స్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ షేక్ రసూల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంట్లోనే సురక్షితంగా ఉండాలని, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం మీతోనే ఉందని, అత్యవసర సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 112, 1070, 18004250101 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పీఎంపీ గౌరవ అధ్యక్షులు అనుముల జయప్రకాష్, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## తుఫాన్ పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** భారీ వర్షాలు మరియు తుఫాన్ కారణంగా కావలి పట్టణంలో ఏర్పాటు చేసిన పెంకుల ఫ్యాక్టరీ, రామ్మూర్తిపేట, బుడంగుంట అంగన్వాడి కేంద్రంల వద్ద ఏర్పాటుచేసిన తుఫాన్ పునరావాస కేంద్రాలను మంగళవారం కావలి ఆర్డీవో సన్నివంశీకృష్ణ తనిఖీలు నిర్వహించడం జరిగింది. అక్కడ ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలను స్వయంగా పరిశీలించి ప్రజలకు అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకోవడం జరిగింది. త్రాగునీరు, విద్యుత్ సదుపాయాల లభ్యత, ఆహార సరఫరా, వైద్య సేవలు, శానిటేషన్ మరియు భద్రత ఏర్పాట్లు వంటి అంశాలపై సమీక్షించడం జరిగింది. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ డిఇ సాయిరాం ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగి పొర్లుతున్న కాటేపల్లి వాగు



**వింజమూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని కాటేపల్లిలో ఉన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. వాహనదారులు ప్రవాహం వేగం అంచనా వేయకుండా వాహనాలతో వాగు దాటుతుండడంతో ఎక్కడ ప్రమాదం జరుగుతుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రమాద బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం కురుస్తున్న తుఫాను వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు ఒక వైపున తెలియజేస్తూ ఉండగా ప్రజలు తమ అవసరాలు నిమిత్తం బయటకు వెళ్లాల్సిన అవసరం ఏర్పడుతుందని అందు చేత తప్పనిసరి పరిస్థితులలో బయటకు వెళ్తున్నారు. కానీ అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా వాగులు వంకలు ప్రవాహాలు వద్ద విధులు నిర్వహిస్తూ ప్రజలను ప్రవాహంలో ప్రయాణం చేయరాదని తెలియజేస్తున్నారు. అసలు ఇంటిలో నుండే బయలుదేరకపోతే ఈ పరిస్థితులు రావని అధికారులు అంటున్నారు. అలాగే వింజమూరు నుండి చాకలి కొండ వైపుగా వెళ్లే వాహనదారులకు వింజమూరులోనే అవగాహన బోర్డులు ఏర్పాటు చేస్తే ప్రమాదాలు నివారించవచ్చు. గొట్టిగుండాలకు వెళ్లే మార్గం కూడా నీరు ప్రవహిస్తున్నందున పూర్తిగా రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రజలు ప్రస్తుత తుఫాను పరిస్థితులను అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా ప్రయాణాలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

## పునరావాస కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా

– చీఫ్ జనరల్ మేనేజర్ జే.రమణాదేవి



**నెల్లూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త –వైద్యం :** విపత్కర వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, పునరావాస కేంద్రాలు, ఆసుపత్రులు, తాగునీటి సరఫరా కేంద్రాలకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆంధ్రప్రదేశ్ సదర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ అధికారులు తెలిపారు. మంగళవారం చీఫ్ జనరల్ మేనేజర్ జే.రమణాదేవి, జనరల్ మేనేజర్ వి.విజయన్, కావలి డివిజన్ పరిదిలోని సముద్ర తీర ప్రాంత గ్రామాలైన ఇస్కపల్లి, వడ్డిపాలెం, తుమ్మలపెంట, పరిసర ప్రాంతాలలోని సబ్ స్టేషన్లు, పునరావాస కేంద్రాలను సందర్శించి విద్యుత్ సరఫరా స్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైనా పరిస్థితి ఎదురైనా గృహాలకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా కల్పించే విధంగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. పునరావాస కేంద్రాలకు ఇప్పటికే విద్యుత్ కనెక్షన్లు అందుబాటులో ఉంచాం. అవసరమైన పోల్స, ట్రాన్స్ఫార్మర్స్, కేబుల్స్, ఇతర విద్యుత్ సామాగ్రి అన్ని సిద్దంగా ఉన్నాయని తెలిపారు. రమణాదేవి ఇస్కపల్లి సబ్ స్టేషన్ను సందర్శించి విద్యుత్ సరఫరా వ్యవస్థను సమీక్షించారు. అనంతరం వర్షాన్ని లెక్కచేయకుండా బోగోలు సెక్షన్ పరిధిలోని వడ్డిపాలెం సబ్ స్టేషన్ వద్ద ప్రజలతో మాట్లాడి విద్యుత్ సరఫరా సక్రమంగా ఉందో లేదో తెలుసుకున్నారు. అలాగే తుమ్మలపెంట సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ సిబ్బందితో సమావేశమై ఎటువంటి పరిస్థితి వచ్చినా తక్షణం స్పందించేలా సిబ్బంది సిద్దంగా ఉండాలని ఆదేశించారు. సిబ్బంది రాత్రి వేళలో కూడా సబ్ స్టేషన్లో ఉండి ఫ్యూజ్ ఆఫ్ కాల్స్ లేదా లైన్ లోపాలు వచ్చిన వెంటనే స్పందించాలి. ఇలాంటి సమయాల్లో మన సమిష్టి కృషి సంస్థ ప్రతిష్టను పెంచుతుంది. ప్రజల విశ్వాసం మన ఏపీఎస్పీడీసీఎల్ పై మరింత బలపడేలా చేయాలని అన్నారు. తరువాత కావలి డివిజన్ కార్యాలయంలో అధికారులు, ఇంజనీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సైక్లోన్కు, ట్రాన్స్ఫార్మర్లు, ఫోల్స్, ఎలక్ట్రిక్ మెటీరియల్, మ్యాన్ పవర్, డ్రిల్లింగ్ యంత్రాలు, వాహనాలు అన్ని సిద్దంగా ఉంచాలని సూచించారు. అదే విధంగా ఫీల్డ్లో పని చేసే సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి, తక్షణ స్పందనకు సిద్దంగా ఉండాలని ఆదేశించారు. చివరగా కావలిలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని సందర్శించి అక్కడ విద్యుత్ సరఫరా సక్రమంగా కొనసాగుతోందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ బెనర్జీ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ రవిచంద్ర, రవి కుమార్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు గాయత్రి, జెడ్ రాయ్, శ్రీనివాసులురెడ్డి, వసంతరావు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## బ్లెస్డ్ హోమ్ కి60 వేల రూపాయలు వితరణ



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:**కావలి కచ్చేరిమిట్ట నందు మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహణలో ఉన్న బ్లెస్డ్ హోమ్ కు ప్రముఖ అంతర్జాతీయ పారిశ్రామిక వేత్త కండే వెంకటేశ్వర్లు తన అత్త కీర్తిశేషులు శనికల అరుణ జ్ఞాపకార్థంగా 60 వేల రూపాయల చెక్కును మంగళవార అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కండే వెంకటేశ్వర్లు మాట్లాడారు విద్యార్థులు మనసుపెట్టి ఇష్టంతో 20 సంవత్సరాలు కష్టపడి చదివితే తరువాత జీవితాంతం సుఖంగా సంతోషంగా జీవించగలరని తెలియజేశారు. మీకోసం సంస్థ ఏర్పాటుచేసిన బ్లెస్డ్ హోమ్ లాంటి హోమ్ లోనే నేను కష్టపడి చదువుకొని ఈరోజు దేశ విదేశాలలో పరిశ్రమలు స్థాపించగలిగాను అని మీరు కూడా పట్టుదలతో చదివితే మీరు కోరుకునే ఏ వృత్తిలోనైనా స్థిరపడి రాణించగలరని అన్నారు. చదువుకోవాలనే ఆశ ఉన్నా ఎక్కడెక్కడో పిల్లలను చేరదీసి వారిని ఆదరించి అక్కున చేర్చుకుని వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తున్న మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ యాజమాన్యానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిజేశారు. ఈ సంస్థకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తానని అన్నారు. హోమ్ పిల్లలతో కలసి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. మీకోసం సేవా సంస్థ ఫౌండర్ దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడారు కండే వెంకటేశ్వర్లు తన కుటుంబంలో ఏ కార్యక్రమం జరిగినా మీకోసం సేవా సంస్థకు తగిన సహాయాన్ని అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. మంచి సంకల్పంతో పనిచేస్తున్న మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థకు కండే వెంకటేశ్వర్లు కుటుంబం అందిస్తున్న సహకారాన్ని మరువ లేనిదని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కండే కుటుంబ సభ్యులు, కండే మిత్రులు తహసిల్దార్ ఎం.నరేష్ వారి కుటుంబ సభ్యులు, వై.దాసు సంస్థ కోఆర్డినేటర్ డానియల్ బాబ్జి తదితరులు పాల్గొనడం జరిగింది.

## కార్తీక మాసం సందర్భంగా సత్యం బృందానికి సత్కారం



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ పిలుపుమేరకు కావలి పట్టణంలో ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్న కావలి పాత ఊరు శివాలయం నందు కావలి పట్టణంలో పేరు ప్రఖ్యాతలు కలిగిన సత్యం సూపర్ బ్రాండ్ బృందం ఆధ్వర్యంలో నాదనీరాజనాలతో కచేరిని ఘనంగా నిర్వహించడం జరిగింది. కచేరిని విన్న భక్తులు, ప్రజలు,ప్రముఖులు అందరూ పరవశించి తన్మయత్వానికి లోను కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, ప్రధాన అర్చకులు శశిధర్ గురుకుల్ మరియు పట్టణ ప్రముఖులు సత్యం సూపర్ బ్యాండ్ మేళం అధినేత తాళ్లపాలెం సత్యనారాయణను వారి బృందాన్ని దుశ్యాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించడం జరిగింది.

## 18 వవార్డు మంగలకట్ట పరిశీలించిన అధికారులు



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీ పరిధిలోని 18 వవార్డు మంగళ కట్ట ఏరియా జగనన్న కాలనీకి వర్షపు నీరు చేరడంతో చైర్పర్సన్ మోర్ల సుప్రజామురళీ, తహసిల్దారు అంబటి వెంకటేశ్వర్లు,కమీషనర్ బాలకృష్ణా, పరిశీలించారు. వర్షపు నీరు నిలబడడంతో కచ్చా డ్రైన్స్ ఏర్పాటు చేసి ఆ వర్షపు నీరు నిలబడకుండా వెంటనే జెసిబిని పిలిపించి ఆనీటిని తొలగిస్తున్నామని తెలియజేశారు. ఈతుపాన్ నేపద్యంలో పిల్లలు, వృద్దులు, ఇంట్లో ఉండాలని అవసరమైతే తప్ప బయటకి రావద్దని తెలియజేశారు. ప్రజలు విద్యుత్ స్తంబాలు కరెంటు తీగలు, ట్రాన్స్పార్మర్లు తాకవద్దని తెలియజేశారు. వర్షం సమయంలో చెట్ల కింద నిలబడుద్దని తెలియజేశారు. తుపాన్ నేపద్యంలోఓ శానిటేషన్ సిబ్బంది,వాటర్ సిబ్బంది,కరెంటు సిబ్బంది, అందరు అందుబాటులో ఉండాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## వంగల్లు,జంగాలకండ్రిక, మర్రిపాడు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత



**సంగం అక్టోబర్ 28 ప్రభాతవార్త :** మొంథా తుపాన్ కారణంగా సంగం మండలం వంగల్లు గ్రామ వద్ద కలుజు ఉదృతంగా ప్రవహిస్తుండడంతో ముందు జాగ్రత్త చర్యగా తహసిల్దారు సోమ్లానాయక్ ఎస్ఐ రాజేష్ కలుజును పరిశీలించారు. వంగల్లు, జంగాల కండ్రిక ,మర్రిపాడు గ్రామాలకు రాకపోకలు నిలిపివేశారు.

## సర్వేపల్లి రిజర్వాయర్ను పరిశీలించిన సోమిరెడ్డి



**వెంకటాచలం,అక్టోబరు 28, ప్రభాతవార్త:** మోంథా తుఫాన్ తీవ్ర ప్రభావం చూపుతున్న నేపథ్యంలో సర్వేపల్లి రిజర్వాయర్ను సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి మంగళవారం పరిశీలి ంచారు .అనంతరం సోమిరెడ్డి 1.7 టీఎంసీ నిల్వ వుండగా ముందు జాగ్రత్తగా నీటిని 1 టీఎంసీకి తగ్గించడం జరిగిందన్నారు.కట్ట ప్రమాదకర పరిస్థితిలో ఉంటే ఇటీవలే పలు చోట్ల గుండ్లు పూడ్చి మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు.2019కి ముందు చంద్రబాబు నాయుడిని కట్ట మీదకు తీసుకొచ్చి రిజర్వాయర్ గురించి వివరించడం జరిగిందన్నారు.దీంతో అప్పట్లోనే రిజర్వాయర్ ఆదునీకర్ణకు నిధులు మంజూరు చేసారన్నారు.తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం రిజర్వాయర్ను పట్టించుకున్న దాకలాలు లేవన్నారు.రిజర్వాయర్ ఆదీరికర్ణ పనులు చేపట్టాలని నివేధిక ప్రభుత్వానికి అందజేసామని,ఫైల్ ఫైనాన్స్ సెక్రటరీలో పెండింగ్లో ఉందన్నారు.తమ హయాంలో తిరుమలమ్మపాళెం హైలేవల్ బ్రిడ్జి,బండేపల్లి డ్యాగపూడి కాలువ మంజూరు చేసిన తరువాత ప్రభుత్వం మారడంతో వైసీపీ ప్రభుత్వం ఈ రెండు పనులను పట్టించుకున్న దాకలాలు లేవన్నారు.వైసీపీ హయంలో బ్రిడ్జి నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదన్నారు.ఇప్పుడు ఆ పనులన్ని రీస్టార్ట్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.మొన్న సీఎం చంద్రబాబు నాయుడు విశ్వసముద్ర పరిశ్రమ వద్దకు వచ్చినప్పుడు ఈ పెండింగ్ పనులకు సంబంధించి వినతులు సమర్పించామన్నారు.అన్ని పనులకు నిధులు సారించి పనులు పూర్తిచేస్తామన్నారు.నవంబర్ నెల లో ఎక్కువ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ చవటపాళెం రాధాకృష్ణ నాయుడు మండల అధ్యక్షులు రాధా కృష్ణా రెడ్డి సర్వేపల్లి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ నాగార్జున రెడ్డి ఇరిగేషన్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే సూచనలతో నిత్యావసర సరుకులు పంపిణీ



**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా రేషన్ సరుకులకు కొంత మంది ప్రజలు రాలేని పరిస్థితుల్లో పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదేశాల మేరకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనలతో మంగళవారం కోవూరు మండలం పాటూరు గ్రామంలో జనసేన, టీడీపీ నాయకులు రేషన్ షాపులకు వెళ్లి నిత్యావసర సరుకులను వారికి పంపిణీ చేసేలా తమవంతు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా పాటూరు జనసేన నాయకులు మండల పార్టీ ప్రదాన కార్యదర్శి నాగిశెట్టి రఘు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ల ఆదేశాల మేరకు ఈ చిన్న కార్యక్రమంలో తమవంతుగా పాల్గొని వారికి సరుకులు అందజేసేలా తమవంతు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## క్లోరినేషన్ తప్పనిసరి



**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేసేలా పంచాయతీ కార్యదర్శి , సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడులో ఉన్న రక్షిత నీటి పథకాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడైనా పైప్లైన్ మరమ్మతులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు ఇన్చార్జి ఏఈ జగదీష్, తదితరులు ఉన్నారు.

## వేగూరు సర్పంచ్ ప్రత్యేక చొరవ





**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** మొంథా తుఫాన్ కారణంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సూచనల మేరకు వేగూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి వారికి భోజనం, దుప్పట్లు పంపిణీ చేసేలా సర్పంచ్ అమరావతి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు బుధవారం ఆమె గ్రామంలో పర్యటిస్తూ పారిశుధ్య సిబ్బంది ద్వారా మురికి కాలువలు పరిశుభ్రం చేయడం, ప్రజలకు తగు సూచనలు చేయడం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. ఈ పరిశీలనలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, టీడీపీ సీనియర్ నాయకులు వేగూరు సుబ్బానాయుడు, కరేటి శ్రీనివాసులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## కూలిన గోడ.. తప్పిన ప్రమాదం



**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు పలు ప్రాంతాల్లో గోడలు, పాత ఇళ్లు పూర్తిగా నానిపోయి ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంది. స్థానిక కోవూరు పంచాయతీ పరిధిలోని అరుంధతివాడలో ఈ ప్రాంతానికి చెందిన పి. హాజరత్తమ్మ ప్రహరీగోడ అకస్మాత్తుగా కూలిపోయింది. అదృష్టవశాత్తు ఆ సమయంలో వర్షం పడడంతో ఆ ప్రాంతంలో ఎవరూ ఉన్న దాఖలాలు లేవు. ఎవరైనా ఉంటే ప్రమాదం జరిగి ఉండేది. ఈ మేరకు సమాచారం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి శారదమ్మ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి అధికారులకు నివేదిక అందజేశారు.

## మాజీ ఎంపీతో ప్రసన్న భేటీ



**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్రెడ్డిని మంగళవారం మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పీఏసీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజమో హన్రెడ్డి నివాసంలో భేటీ అయిన వారు ప్రస్తుతం జిల్లాలో, రాష్ట్రంలో జరుగుతు న్న రాజకీయ పరిస్థితులు, అరెస్టు నేప థ్యం తదితర వాటిపై ప్రత్యేకంగా చర్చించారు. ఈ భేటీలో ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్రెడ్డి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ వీరి చలపతిరావు, ఏపీఎల్డీఏ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైసీపీ నేతలు కలువబాల శంకర్రెడ్డి, బిరదవోలు రూప్కుమార్రెడ్డిలు ఉన్నారు.

## తుఫాన్తో.. ఇబ్బందుల్లో ప్రజలు



**కోవూరు, అక్టోబరు 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి తోడు మొంథా తుఫాన్ కూడా కలవడంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పాదాచారులు సైతం నడిచేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కోవూరులోని సాయి బాబా గుడి సమీపంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి కింద నీరు చేరి వాహనచోదకులకు తీవ్ర ఇబ్బందులు కలుగజేస్తుంది. నేషనల్ హైవే అధికారులు దీనిపై ఏ మాత్రం దృష్టి పెట్టకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడింది. పలు ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లపై భారీస్థాయిలో నీరు ప్రవహించాయి.

## సొంత నిధులతో నేతలు భోజనాలు పంపిణీ





**కోవూరు, అక్టోబరు 28 ప్రభాత వార్త :** ప్రస్తుతం ఏర్పడిన అకాల వర్షాలు, తుఫాన్ కారణంగా పలు ప్రాంతాల్లో ప్రజలు కూలీ నాలీ పనులు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లోని ప్రజలకు మంగళవారం నియోజకవర్గ టీడీపీ ఎస్టీ సెల్ నాయకులు యాకసిరి లోక్ సాయి విన్నకోట రాధా కృష్ణ, జనసేన మండల ప్రధాన కార్యదర్శి నాగిశెట్టి రఘు, పీవీ ప్రసాద్లు ప్రత్యేకంగా చొరవ తీసుకుని పాటూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో 200 మందికి పైగా ఆహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారికి ఆయా ప్రాంతాల గ్రామస్తులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని దానాల్లోకల్లా అన్నదానం గొప్పదనే ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సీహెచ్ శ్రీనివాసులు, బి. కిషోర్ యాదవ్ కె. వినయ్, మనోజ్, తదితరులు ఉన్నారు.

## మల్లయ్యమెట్ట సెంటర్‌లో.. సమస్యను పరిష్కరించిన అధికారులు



**దగదర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త** దగదర్తి గ్రామంలోని మల్లయ్యమెట్ట సెంటర్ నందు నీరు పోయేదానికి లేక గృహాల మధ్యలో నిలబడిపోవడంతో అక్కడ నివసించే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై 'రోడ్లపైనే వర్షపు నీరు.. పట్టించుకునే నాధుడు కరువు'అనే శీర్షికనే వార్త దినపత్రికలో కథనం ప్రచురితమైంది. స్పందించిన తహసీల్దార్ కృష్ణ, ఎస్సై జంపని కుమార్ ఆ ప్రదేశాన్ని సందర్శించి మంగళ వారం జోరు వానను సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం ఎస్సై జంపని కుమార్ దగ్గరుండి జేసీబీ సా యంతో నీటిని కాలువకి తరలించేలా చేశారు. స్థానిక నివాసితులు ఎస్సై జంపకి కుమార్, తహసీల్దార్ కృష్ణ, వార్త దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎవరికి ఏ ఇబ్బందులు ఉన్నా పునరావాస కేంద్రాల్లో ఉండొచ్చు






**దగదర్తి, అక్టోబర్ 28, ప్రభాతవార్త** దగదర్తి మండల ప్రాంతంలో గత మూడు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో మండల ప్రాంతంలోని గ్రామాలు ఎక్కడ ఎవరు ఇబ్బంది పడ్డా ఆ గ్రామంలోని స్కూల్‌ను ప్రభుత్వం కేంద్రాలను పునరావాస కేంద్రాలుగా చేశారు. ఎవరికి ఇబ్బంది కలిగిని వచ్చి ఆ కేంద్రంలో ఉండాల్సిందిగా మండల అధికారులు చెబుతున్నారు. తహసీల్దార్ కృష్ణ, ఎస్సై జంపని కుమార్ మండలంలోని అన్ని గ్రామాలను గమనిస్తూ చెరువులు, కాలువలు గమనించి ఎవరికి ఇబ్బంది కలిగిన వాళ్లకు మేమున్నామని భరోసా ఇస్తున్నారు. రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామంలోనూ గమనించుకునేటట్లుగా వాళ్లకి శిక్షణ ఇచ్చారు. ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని తెలియజేశారు. వారికి గట్టిగా సూచనలు ఇచ్చారు. దగదర్తి మండలంలోని గ్రామ ప్రజలు జాగ్రత్తగా గృహాలలోనే ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు పోవద్దని దగదర్తి మండలంలోని మండలాధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**పునరావాస కేంద్రాలు:** దగదర్తిలో జెడ్‌పీపీ హైస్కూల్(ఇన్‌చార్జి ఆఫీసర్ జి.వెంకటేశ్వర్లు నెం.994 9911747, పెద్దపుత్తేడులో జెడ్‌పీపీ హైస్కూల్(ఇన్‌చార్జి ఎం.భాస్కర్, నెం.8686949440), ఉలవపల్లిలో ఆర్‌బీకే(ఇన్‌చార్జి హేమంత్ కుమార్, నెం.6302496046), అనంతవరంలో అంగన్‌వాడీ సెంటర్(ఇన్‌చార్జి రవీందర్ నెం.9100121776), ధర్మవరం లో ఆర్‌బీకే(ఇన్‌చార్జి కే.ప్రియాంక నెం.9848946609), తురిమెర్లలో ఎంపీపీ స్కూల్(ఇన్‌చార్జి పి.అచ్చయ్య, నెం.7995081603), తడకలూరులో ఎంపీపీ స్కూల(ఇన్‌చార్జి భాస్కరరావు, నెం.9440820358).

## తుఫాన్ తీవ్రత నేపథ్యంలో సర్వేపల్లిలో హై అలెర్ట్



**నెల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త -వైద్యం** మొంథా తుఫాన్ తీవ్రత నేపథ్యంలో సర్వేపల్లిలో హైఅలెర్ట్ ప్రకటించారు. అన్ని శాఖల అధికారులతో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి గూగుల్ మీట్ నిర్వహించారు. మండలాల వారీగా అధికారులతో మాట్లాడి పరిస్థితులు తెలుసుకోవడంతో పాటు కీలక సూచనలు చేశారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా వ్యవహారించాలని ఆదేశించారు. పలు గిరిజన కాలనీల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి భోజన సదుపాయం కల్పించాలని అధికారులకు తెలియజేశారు. మిగిలిన ప్రాంతాల్లోనూ ఇబ్బందులున్న పరిస్థితుల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. సహాయక చర్యలకు అవసరమైతే ఎస్‌ఈఐఎల్, కృష్ణపట్నం పోర్టు తదితర కంపనీల సహకారం తీసుకుంటామన్నారు. సర్వేపల్లి రిజర్వాయర్ కోడూరు చెరువుతో పాటు అన్ని జలవనరుల్లో నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్యశిబిరాలు నిర్వహించడంతో పాటు గర్భిణులను ఆసుపత్రులకు తరలించాలని వైద్యాధికారులకు సూచించారు. తాగునీరు కలుషితం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మనుబోలు మండలం కొలనకుదురు ప్రాంతంలో సహాయచర్యలు చేపట్టేందుకు పడవను అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులను కోరారు. కండలేరు స్పిల్ వే దిగువ ప్రాంతంలో ప్రొక్లెయిన్లతో వరదనీటి ప్రవాహానికి మార్గం సుగమం చేసే పనులు కొనసాగుతున్నాయని తెలిపిన అధికారులు. స్పిల్ వే దిగువ ప్రాంతంలో అత్యంత అప్రమత్తంగా వ్యవహారించాలని, కండలేరు డ్యాం అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని సూచించారు. అధికారులు బృందాలుగా ఏర్పడి సహాయ చర్యల్లో పాలుపంచుకోవాలని ఆదేశించారు.

## ప్రజల భద్రత కోసం రహదారులపై ఆంక్షలు : ఎస్పీ




**నెల్లూరు క్రైమ్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరికల మేరకు, మోంతా తుఫాన్ కారణంగా భారీ వ ర్షాల ప్రభావిత జిల్లాల్లోని జాతీయ రహ దారులలో ప్రయాణించే భారీ వాహ నాలను మంగళవారం రాత్రి నుండి నిలిపివేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల తెలిపారు. ప్రజల భద్రత కోసం ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ కొన్ని అత్యవసర చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడిం చారు. ఈ నిబంధనలు మంగళవారం రాత్రి 7:00 గంటల నుండి అమలులోకి వస్తాయని, అన్ని జాతీయ రహదారులు, రాష్ట్ర హైవేల్లో ప్రైవేటు, వాణిజ్య వాహనాల ప్రయాణం పూర్తిగా నిషేధించబడుతుందన్నారు. వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో లేదా సురక్షితమైన ప్రదేశాల్లో వాహనాలు నిలుపుదలచేసు కోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరూ ప్రయాణాలు చెయ్యొద్దన్నారు. ప్రజల భద్రత తమకు అత్యంతప్రాధాన్యం .తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత ఈనిబంధనలు ఉపసంహ రించబ డతాయని, ఈ సమయంలో ప్రజలు అలోచించి, సహకరించాలని కోరారు. వాతావరణ శాఖ ఇచ్చే హెచ్చ రికలను, పోలీసు సూచనలను, ఆదేశాలను తప్పకుండా పాటించమని, పోలీసులకు సహకరించమని, అవస రమైన సహాయం కోసం వెనుకాడకుండా తక్షణం సంప్రదించమని విజ్ఞప్తిచేశారు. ఏదైనా అత్యవసర సహా యం అవసరమైనప్పుడు లేదా అవాంఛనీయ సంఘటనలు ఎదురైనప్పుడు, 24/7 అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూమ్‌ను ఏర్పా టు చేయడం జరిగిందని, వెంటనే డయల్ 112 కానీ, పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్స్ 9392903413, 9440796383, 9440796370లకు సమాచారం తెలపాలని సూచించారు.

## బొగ్గేరు వాగులో మృతిచెందిన బాలుని కుటుంబాన్ని ఆదుకుంటాం : మంత్రి ఆనం


**మర్రిపాడు , అక్టోబరు28,ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం రామానాయుడుపల్లి గ్రామానికి చెందిన జయరామయ్య కుమారుడు కోనంకి తేజ (7వ తరగతి విద్యార్థి) ప్రమాదవశాత్తు వాగులో పడి మృతిచెందడం చాలా బాధాకమని, విద్యార్థి కుటుంబాన్ని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటామని రాష్ట్ర దేవాదాయ-ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం సంఘటన జరిగిన వెంటనే స్థానిక రెవెన్యూ , పోలీస్ అధికారులు అవసరమైన తక్షణ చర్యలు చేపట్టారని మంగళవారం పోస్టుమార్టం నివేదిక పూర్తికాగానే శాఖాపరమైన నివేదిక ప్రభుత్వానికి పంపాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని మంత్రి ఆనం ఆదేశించారు.

## మేకపాటిని కలిసిన నల్లపురెడ్డి



**ఆత్మకూరు , అక్టోబరు28,ప్రభాతవార్త:** మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డిని నెల్లూరు డైకస్‌రోడ్డులోని మేకపాటి నివాసంలో మంగళవారం మాజీ మంత్రి, వైసిపి రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగొపాల్‌రెడ్డి, డిసిఎంఎస్ మాజీ చైర్మెన్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతిరావు, ఎపిఎల్‌డిఎ చైర్మెన్‌గొల్లపల్లి విజయ్‌కుమార్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు కలువబాల శంకర్‌రెడ్డి, కోవూరు నియోజకవర్గ వైఎస్‌ఆర్‌టియుసి అధ్యక్షుడు బిరదవోలు రూప్ కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పాఠశాలలకు, జూనియర్ కళాశాలకు సెలవు : కలెక్టర్



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మోంతా తుఫాను నేపథ్యంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నెల 29న (బుధవారం) అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ పాఠశాలలు, అంగన్వాడీ పాఠశాలలకు, అలాగే అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, జూనియర్ కళాశాలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్తర్వులను అన్ని రకాల పాఠశాలలు, జూనియర్ కళాశాలల యాజమాన్యాలు విధిగా అమలుచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

## పారిశుద్ధ్య కార్మికులకు రైన్ కోట్లు పంపిణీ



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలో పారిశుద్ధ్య కార్మికులకు ,వాటర్ సిబ్బందికి, కరెంటు సిబ్బందికి చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా,కమిషనర్ చేతులమీదుగా రైన్‌కోట్లు పంపిణీ చేశారు. చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ మాట్లాడుతు ఎండైనా, వానైనా తుఫాన్ అయినా లెక్క చేయకుండా మున్సిపాల్టీలో ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు,వాటర్ సిబ్బందికి, కరెంటు సిబ్బందికి రైన్‌కోట్లు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు.

## కావలి తీరాన్ని పరిశీలించిన ఆర్డిఓ,తహసీల్దార్



**కావలి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మొందా తుఫాన్ ప్రభావంతో వాయుగుండంగా మారి రెండు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నందున సముద్రం లోని అలలు ఎగిసిపడుతూ దాదాపు 50 అడుగులు ముందుకు వచ్చిన సందర్భంగా కావలి రూరల్ మండలం తుమ్మలపెంట బీచ్ వద్ద సముద్ర ప్రాంతాన్ని మంగళవారం కావలి ఆర్డిఓ సన్ని వంశీకృష్ణ, కావలి తాసిల్దార్ శ్రావణ్ కుమార్ లు పరిశీలించడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు లేదా తుఫాన్ పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించడం జరిగింది.పర్యాటకులు కానీ మత్స్యకారులు కానీ సముద్రం వద్దకు రానివ్వకుండా గట్టి బందోబస్తు చర్యలు చేపట్టాలని అక్కడ ఉన్న పోలీసులను, మెరైన్ పోలీసులను ఆదేశించడం జరిగింది.కావలి రూరల్ మండలం అన్నగారి పాలెం పంచాయితీ వెంకటేశ్వరపురం లోని లోతట్టి ప్రాంతాల వారిని తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తుఫాను పునరావాస కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చేవూరు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.




## " మొంథా తుపాన్‌తో " నెల్లూరు అతలాకుతలం

-నెల్లూరు టౌన్‌లో రోడ్లన్ని జలమయం -స్తంభించిన జనజీవనం
-నీటి మునిగిని శివారు ప్రాంతాలు - బిక్కుబిక్కు మంటున్న నగర ప్రజలు
- ముంపువాసులను పునరావసాలకు తరలిస్తున్న అధికారులు





**నెల్లూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త** మొంథా తుపాన్‌తో నెల్లూరు రోడ్లన్ని జలమ యమైయ్యాయి.డ్రైన్లు పొంగి పొర్లుతున్నాయి. జనజీవనం స్తంభించింది. శివారు ప్రాంతాలు నీటమునిగాయి. శివారు ప్రాంత ప్రజలను అధికారులు పునరావాసాలకు తరలించారు.అధికారులు, పలు పార్టీల నాయకులు ప్రజలకు తమవంతుగా బోజన సదుపాయాలు కల్పిస్తున్నారు. ఏక్షణం ఏమి జరుగుతోందోనని ప్రజలు బిక్కుబిక్కు మంటున్నారు. తుపాన్ కాకినాడ నుండి దిశ మార్చుకొని నెల్లూరు,ఒంగోలు మద్యలో తీరం దాటుతుందన్న సోషల్‌మీడియా ప్రసారాలతో ప్రజలు హడలిపోతు న్నారు.పెన్నానది ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రజలు తుపాన్ ఎప్పుడెప్పుడు తీరం దాటుతుందా అని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని కాలం గడుపుతున్నారు.

## తుఫాన్ బాధితుల వసతులపై ఆరా తీసిన ఎమ్మెల్యే



**కొడవలూరు, అక్టోబర్ 28 ప్రభాత వార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం, కొడవలూ రు గ్రామాలలో వర్షాల వల్ల ఇబ్బంది పడే ప్రజల కోసం ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాలను కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పర్యవేక్షించి ఆరా తీశారు. మొంథా తుపాను తీవ్ర రూపం దాల్చిన నేపథ్యంలో అధికారులు, నాయకులు సమిష్టిగా పని చేసి బాధితులను ఆదుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని ఆమె సందర్శించి బాధితులకు భోజనం,దుప్పట్లు అందజేశారు. తుఫాన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వంశీకృష్ణ, తహశీల్దారు స్ఫూర్తి రెడ్డి, ఎంపీడీవో సుబ్బారావు, కొడవలూరు మండలం టిడిపి అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు, మండల నాయకులు వినీల్ రెడ్డి, సూర్య, కోవూరు వెంకీ, నక్క రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ బాధిత గిరిజనులకు జనసేన అండ

**తోటపల్లి గూడూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త:** మండలంలోని పేదూరు పంచాయతీ కొలిదిబ్బ గిరిజన కాలనీలలో తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు జనసేన పార్టీ తరఫున సహాయం అందించారు. జిల్లా జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో గిరిజనులకు భోజన వసతి, ఇంటి పైకప్పులకు ప్లాస్టిక్ పట్టాలు, ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ,** ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు గిరిజన కాలనీల్లో సహాయక కార్యక్రమం చేపట్టాం. తుఫాన్ సమయంలో ఎవరూ ఆకలితో ఉండకూడదు, అందుకే ఆహార ప్యాకెట్లు, అవసరమైన వస్తువులు అందిస్తున్నాం, అని అన్నారు. అనంతరం ఆయన తుఫాన్ హెచ్చరికలను జారీ చేస్తూ, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రాయపు పవన్, కోవెరపాలెం యువనాయకులు ముత్యాల అమర్నాథ్, మండల అధ్యక్షులు అంఖ్యం సందీప్ నాయుడు, శ్రీపతి రాము తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ఆధ్వర్యంలో 24 గంటలు హెల్ప్ లైన్ : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 28,ప్రభాతవార్త:** మొంథా తుఫాను ప్రభావం కారణంగా నగర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు సహాయక చర్యలను 24 గంటల పాటు అందించేందుకు నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో ఏర్పాటు చేసిన హెల్ప్ లైన్ నిర్వహణ తీరును కమిషనర్ వై.ఓ నందన్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేసి పరిశీలించారు. సహాయక చర్యల హెల్ప్ లైన్ సెంటర్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది హాజరు వివరాలను తనిఖీ చేశారు. హెల్ప్ లైన్ నెంబర్లకు వచ్చే సమాచారాన్ని సంబంధిత విభాగం అధికారులకు వెంటనే చేరవేసి, సహాయక పనులు వేగవంతంగా పూర్తి అయ్యేవరకు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. హెల్ప్ లైన్ నెంబర్ కు ఫోన్ చేస్తున్న వారి పూర్తి వివరాలను సేకరించి వారి సమస్య తీవ్రతను అర్థం చేసుకుని తక్షణమే స్పందించాలని కమిషనర్ సూచించారు. అనంతరం స్థానిక బాలాజీ నగర్ బాజీ తోట ప్రాంతంలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కేంద్రంలో వరద ముంపు ప్రాంతాల నుంచి పునరావాసానికి తరలించిన ప్రజలకు అందుతున్న వసతులు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు కమిషనర్ వెంట పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన బ్లాక్ స్పాట్స్ క్లియరెన్స్ - కమిషనర్ వై.ఓ.నందన్



**నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 28,ప్రభాతవార్త:** ముంథా తుఫాను నేపథ్యంలో కురుస్తున్న భారీ వర్షాలకు డ్రైన్ కాలువల వరదనీటి ప్రవాహాన్ని కమిషనర్ మంగళవారం నగరవ్యాప్తంగా పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక గాంధీ బొమ్మ కూడలి ట్రంకు రోడ్డు తదితర ప్రాంతాలలో రైలు కాలువలను పరిశీలించి బ్లాక్ అయిన ప్రాం తాలలో యుద్ధ ప్రాతిపదికన క్లియరెన్స్ చర్యలు చేపట్టమని సిబ్బందిని ఆదేశించారు. రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలవకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అదేవిధంగా స్థానిక 24 / 3 ఇందిరమ్మ కాలనీ రెండవ వీధి ప్రాంతంలో భారీ వర్షాలకు కూలిపోయిన పెద్ద వృక్షాన్ని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు శానిటేషన్ కార్యదర్శి నేతృత్వంలో సచివాలయ అన్ని విభాగాల అధికారులు సిబ్బం ది తొలగించి వీధిలో క్లియరెన్స్ పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అరవ శ్రీని వాసులు, సచివాలయ కార్యదర్శులు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## లోతట్టు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలింపు



**సైదాపురం, అక్టోబర్ 28, ప్రభాతవార్త** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతంలో ఉన్న గ్రా మాలను తహసీల్దార్ ఎం.సుభద్ర, ఎంపీ డీవో ఎంవీ రామ్మోహన్‌రెడ్డి, ఎస్సై కాంతి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎం.సుభద్ర మాట్లాడుతూ ఊటుకూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మిక్స్‌డ్ కాలనీలోకి వర్షపు నీరు చేరడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని ముంద జాగ్రత్త చర్యలుగా ఎటువంటి ప్రమాదాలకు గురి కాకుండా ఉండేందుకు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి సుమారు 59 మందిని తరలించడం జరిగిందని, అలాగే కట్టుబడిపల్లి గ్రామంలోకి నీరు చేరడంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 27మందిని స్థానిక ఎంపీయూపీ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించి వీరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఆమె సూచించారు.